207) పాడి/కేదారగౌళ

ప॥ విష్ణుడే యింతానని భావించుటే బుద్ధి। వైష్ణవుడై యాచార్యసేవసేయుటే బుద్ధి॥

చ॥ కొండవంటితనలోనికోపము రేగ వచ్చితే। దండనే యెచ్చరి వూరకుండుటే బుద్ధి।
మెండుగా బరకాంతల మీదితమి పుట్టితేను। అండుకాచందుకు భ్రమయకుండుటే బుద్ధి॥

చ॥ అట్టె యెవ్వరయినా గృహారామాదులపై నాస। పుట్టించితే వానివెంట బోనిదే బుద్ధి।
చుట్టపుసమ్మంధాన సోకితే పరబాధలు। చుట్టుకోక లోనుగాక జునుగుటే బుద్ధి॥

చ॥ తప్పదింతా దైవికమే తనవద్దనున్నవారి। దప్పులుపట్టనిదే తగిన బుద్ధి।
యెప్పుడూ శ్రీవేంకటేశు డెదలోన నున్నవాడు। చొప్పెత్తి యాతనిమూర్తి చూచుటే బుద్ధి॥